# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

ఆదివారం | 27 ఏప్రిల్ 2025 | పేజీలు 8


- దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి ఫంక్షన్ హాల్‌లో ఈ భూ భారతి సదస్సు నిర్వహణ..
- మండల వ్యాప్తంగా హాజరైన రైతులు,ప్రజలు, కలెక్టర్ గౌతమ్ దృష్టికి సమస్యలు..
- ప్రభుత్వ భూముల కబ్జాలు..! డబుల్ రిజిస్ట్రేషన్‌ల వ్యవహారాలపై ఫిర్యాదులు..!
- దరఖాస్తులు ఆర్డీవోకి అందజేసిన 7 రోజుల్లో సమస్యలు పరిష్కారం అవుతాయని హామీ..
- రైతుల ఒక్కో సమస్యపై వివరణ ఇచ్చిన జిల్లా కలెక్టర్ అండ్ అడిషనల్ కలెక్టర్..
- పలు భూ చట్టాల సమ్మేళనంతో ఒకే చట్టాన్ని తెచ్చేందుకు రెవెన్యూ మంత్రి ఆలోచన..
- 20-25 భూ చట్టాలను, క్రోడీకరించి నూతన చట్టాన్ని ఆవిష్కరణపై సదస్సులో కలెక్టర్..
- రెవెన్యూ, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, హైడ్రా శాఖల సమన్వయంతో ఆక్రమణలపై వేటు..
- ప్రధాన సమస్యగా మారిన ఎంక్రోచ్‌మెంట్‌లపై కఠిన చర్యలు చేపడుతామన్న కలెక్టర్..



అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా..



సదస్సులో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి..



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

# భూ భారతి సదస్సులో..
# సమస్యల వెల్లువ

## ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో, కలెక్టర్ గౌతమ్ హాజరు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 26:** భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో, రైతులు సమస్యలను ఈ చట్టంలో పరిష్కరించే అవకాశం ఉందని, మీ గ్రామాలలో రెవెన్యూ అధికారులు నిర్వహించే రెవెన్యూ సదస్సులో మీరు దరఖాస్తులు ఇస్తే వాటికి శాశ్వత, సత్వర పరిష్కారం ఉంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేసారు.. శనివారం దుండిగల్ గండిమైసమ్మ మండలంలోని బహుదూర్‌పల్లి మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవగాహన సదస్సులో రైతులు తెలిపిన సమస్యలకు ఈ భూ భారతి చట్టంలో పరష్కారం ఉంటుందని,

-2లో

# భూ భారతి సదస్సులో..!
# కబ్జాలపై వెల్లువెత్తిన ఫిర్యాదులు..!

## కన్నీటి పర్యంతమైన మహిళలు.. అందుకు అధికారులే కారణమని మహిళ ఆవేదన..!

- దుండిగల్ గండిమైసమ్మ భూ భారతి సదస్సులో రసాబాసా..!
- తెలంగాణలో బాదేవాడిదే బడితెగా తయారైందని ఆవేదన చెందిన మహిళ..
- డబుల్ రిజిస్ట్రేషన్‌తో మోసపోయానన్న కోస్తాంధ్రకు చెందిన మహిళా బాధితురాలు..
- 227 ప్రభుత్వ భూమి కాదని.. పట్టా భమి అంటూ కితాబిచ్చిన వ్యక్తి..
- బౌరంపేట్ 166 ప్రభుత్వ భూమి కబ్జాలపై మరికొందరి ఆరోపణలు..
- చెరువు తూములు సిమెంటు కాంక్రీట్‌తో మూసివేసి నాలాలు ఆక్రమణపై ఫిర్యాదు..
- చెరువు శిఖం భూముల రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి లేదని కొందరు..
- ఏళ్ళ తరబడి తాము అనుభవిస్తున్న భూమి ప్రభుత్వం స్వాధీన పరచుకోవడంపై ఒకరు..
- కలెక్టర్‌కి తమ గోడును తెలియజేసే క్రమంలో ఎవరి ఆవేదన వారిది..!
- వేసెక్టమి ఆపరేషన్ చేయించుకున్న వారి భూములు రెజ్యూమ్ చేసుకున్నారని..



కలెక్టర్‌కి ఆవేదన తెలియజేస్తున్న బాధిత మహిళ.. దూలపల్లి..

-3లో

# గులాబీ రజతోత్సవ సంబురం

- ఎల్కతుర్తిలో నేడు బహిరంగ సభ
- కేసీఆర్ సహా హాజరుకానున్న పార్టీ నేతలు
- పునరుత్తేజమే లక్ష్యంగా దిశానిర్దేశం చేయనున్న భారాస అధినేత

-5లో




హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001లో ఆవిర్భవించి.. 13 ఏళ్ల ఉద్యమ పార్టీగా.. తొమ్మిదిన్నరేళ్ల అధికార పార్టీగా.. ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీగా భిన్నపాత్రలు పోషిస్తున్న భారత రాష్ట్ర సమితి (భారాస) రజతోత్సవ సంబరానికి సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్ర సమితి (తెరాస)గా మొగ్గ తొడిగిన పార్టీ.. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడగానే తొలి ప్రభుత్వంగా అధికారంలోకి వచ్చింది. ఎనిమిదేళ్ల తర్వాత జాతీయస్థాయిలో విస్తరించాలనే లక్ష్యంతో 2022లో 'భారాస'గా రూపాంతరం చెంది.. ఇప్పుడు రజతోత్సవ సభ

# భూ భారతి సదస్సులో.. సమస్యల వెల్లువ..



సదస్సులో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్..




మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

## ధరణీతో పిఓబి సమస్యలు..

ధరణి వల్లనే పిఓబి సమస్యలు చాలా ఉన్నాయని, భూ భారతి చట్టంలో పిఓబి రద్దుచేసే అధికారం కల్పించారని అడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు.. ఈ భూభారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసంబర్ 31న ఏడాది మొత్తంలో జరిగిన మార్పులు, చేర్పులను ఆన్‌లైన్‌లో ప్రింట్ తీసి ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని అందువల్ల మీకందరికి మీమీ భూముల రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని అదనపు కలెక్టర్ వివరించారు. గ్రామ పంచాయతీ అధికారులను నియమించి ప్రతి గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఏవైనా భూ వివాదాలు, తగాదాలు ఉంటే వాటిని తహాసీల్దార్‌ల దృష్టికి తీసుకువెళతారని తెలిపారు.. ఈ సదస్సులో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, దుండిగల్ తహాసీల్దారు మతిన్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధరణీలో రెవెన్యూ అధికారుల చేతులు కట్టేశారు:అడిషనల్ కలెక్టర్..

"టెనెన్స్,..భూధాన్..ఇనామ్" భూముల సమస్యలపై, భూ భారతి సదస్సులో వచ్చిన పలు ఫిర్యాదులపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు.. దుండిగల్ భూ భారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ టెనెన్స్, భూధాన్, ఇనామ్ భూముల సమస్యలకు చట్టాలున్నాయని, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తే పరిష్కారం అవుతుందని అన్నారు.. గతంలో ధరణీలో రెవెన్యూ చేతులు కట్టేశారని..! భూ భారతి చట్టంలో రెవెన్యూకి అధికారం కల్పించారని, తక్షణ పరిష్కారం అవుతాయని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు.. రైతులకు ఆదరాబాదర అవసరం లేదని, మీ గ్రామాలలో ఏర్పాటు చేసే రెవెన్యూ సదస్సుల్లో మీ సమస్యలకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు..



సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకొస్తున్న మహిళా బాధితురాలు..

- మొదటి పేజీ తరువాయి

భూ భారతి పరిధిలో లేని సమస్యలకు తగు సూచనలు రెవెన్యూ అధికారులు ఇస్తారని అన్నారు. భూధాన్, ఇనాం చట్టాల ద్వారా కలిగే సమస్యల పట్ల సదస్సు ఏర్పాటు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి చేప్పారని కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు..

### వివిధ భూ చట్టాల సమ్మేళనంతో..త్వరలో ఒకే చట్టం..!

భూ భారతి చట్టం సదస్సులో ప్రసంగిస్తున్న కలెక్టర్ గౌతమ్ దృష్టికి..! ప్రజలు, రైతుల నుండి పలు రకాల భూ సమస్యలను వివరించారు.. అందుకు గాను, దాదాపు 20 నుండి 25 భూ చట్టాలు ఉన్నాయని, వాటన్నింటిని క్రోడీకరించి ఒకే నూతన చట్టాన్ని తీసుకు రావాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆలోచనలో ఉందన్నారు. రైతులకు, ప్రజలకు ఉపయోగపడేలా అన్ని చట్టాలను కలిపి సింగిల్ రెవెన్యూ చట్టం త్వరలోనే తేవడానికి కసరత్తు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.. ధరణి చట్టంలో రెవెన్యూ శాఖ చేతులు కట్టేసినట్టు అయిందని, ఈ భూ భారతి చట్టంలో రైతులు, భూస్వాముల భూ సమస్యలు తీర్చే అధికారం రెవెన్యూ అధికారులకు కల్పించారని అన్నారు.. రెవెన్యూ, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, హైడ్రా శాఖల సమన్వయంతో ఎంక్రోచ్ మెంట్ సమస్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. ఈ సదస్సులో భూ భారతిలో తీరని సమస్యలను, సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని కలెక్టర్ గౌతమ్ పోత్రు సూచించారు..





భూ భారతి సదస్సులో మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్..



రైతుల అర్జీలను పరిశీలిస్తున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- దుండిగల్ గండిమైసమ్మ భూ భారతి సదస్సులో రసాబాసా..!
- తెలంగాణలో బాదేవాడిదే బడితెగా తయారైందని ఆవేదన చెందిన మహిళ..
- డబుల్ రిజిస్ట్రేషన్‌తో మోసపోయానన్న కోస్తాంధ్రకు చెందిన మహిళా బాధితురాలు..
- 227 ప్రభుత్వ భూమి కాదని.. పట్టా భమి అంటూ కితాబిచ్చిన వ్యక్తి..
- బౌరంపేట్ 166 ప్రభుత్వ భూమి కబ్జాలపై మరికొందరి ఆరోపణలు..
- చెరువు తూములు సిమెంటు కాంక్రీట్‌తో మూసివేసి నాలాలు ఆక్రమణపై ఫిర్యాదు..
- చెరువు శిఖం భూముల రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి లేదని కొందరు..
- ఏళ్ళ తరబడి తాము అనుభవిస్తున్న భూమి ప్రభుత్వం స్వాధీన పరచుకోవడంపై ఒకరు..
- కలెక్టర్‌కి తమ గోడును తెలియజేసే క్రమంలో ఎవరి ఆవేదన వారిది..!
- వేసెక్టమి ఆపరేషన్ చేయించుకున్న వారి భూములు రెజ్యుమ్ చేసుకున్నారని..


కలెక్టర్‌కి చేతులెత్తి మొక్కుతున్న దూలపల్లికి చెందిన వృద్ధ మహిళ..

### కుటుంబ నియంత్రణకి ఇచ్చిన భూములు గుంజుకున్మరు..

దుండిగల్ మండలం బౌరంపేట్ సర్వే నెంబర్ 472లో 1972-73లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న మగవారికి, అప్పటి ప్రభుత్వం కొంత భూమిని ఇచ్చిందని, అదే ప్రభుత్వ భూమిని దిల్ సంస్థకు కేటాయించిందని కాంగ్రెస్ నాయకుడు బౌరంపేట్ బాధితుడు చింతకింది సురేష్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాడు.. ఇప్పటికీ అదే భూమిలో కొందరు వ్యవసాయం చేసుకుంటున్నది అధికారులు పరిశీలిస్తే తెలుస్తుందని సురేష్ అన్నాడు..

# భూ భారతి సదస్సులో..! కబ్జాలపై వెల్లువెత్తిన ఫిర్యాదులు..!

## కన్నీటి పర్యంతమైన మహిళలు.. అందుకు అధికారులే కారణమని మహిళ ఆవేదన..!


భూమి కొనుగోలు చేసిన పదేళ్ళకి తమదంటూ మరొకరు వచ్చారని దూలపల్లి మహిళ(కోస్తాంధ్ర)

అప్పట్లో ధరణీ ఏర్పాటు చేసిన తర్వాతే లోపాలు బయట పడ్డాయి.. నిజానికి కారణం ఏదైనా, భూ సమస్యలు సవరించడానికి, పరిష్కరించడానికి, రెవెన్యూ అధికారులకి అధికారం లేకపోవడం నిజమే.. కానీ అదే ధరణీ లొసుగులతో "నోషన్‌ఖాతా టు రిజిస్ట్రేషన్‌లు" చేసుకునే అవకాశం కబ్జాదారులకు బాగా ఉపయోగపడింది.. అందులో ఒకటి బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ..! సుమారు 200 ఎకరాలు ధరణీ రిజిస్ట్రేషన్‌లు, చేయడంలో సీసీఎల్‌ఏ కమిషనర్, కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.. మిగతావి మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో యధావిధిగా రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ నేటికీ కొనసాగుతుంది..ధరణీని తప్పుగా ప్రచారం చేస్తున్న కలెక్టర్‌లు, ఇప్పుడు అదే రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారు..? రేపు భూ భారతి చట్టంలో లొసుగులు ఉన్నాయని తేలితే..? భూ భారతి చట్టాన్ని అమలు చేసి కొద్దిరోజులే అయినప్పటికీ.. సమస్యల పరిష్కారం చేసే క్రమంలో నిజ నిజాలు బయట పడుతాయని ఆరోపణలు లేకపోలేదు..

**దుండిగల్, పెన్ పవర్, ఏప్రిల్ 26:** దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు రసాబాసగా మారింది.. ప్రభుత్వ భూముల కబ్జాదారులకు పట్టాలు ఎలా వచ్చాయని, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జేమ్స్ అధికారులను నిలదీశాడు.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియంతృత్వ విధానాలు అనుసరించి కబ్జాదారులు రాజ్యం ఏలారని జేమ్స్ ఆరోపించాడు.. సంబంధిత కబ్జాలను పిరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. మండలంలోని దూలపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ తన భర్త చనిపోయాడని, తమ పత్రాలు ఎత్తుకెళ్ళి రిజిస్ట్రేషన్‌లు చేయించుకుని తమకు అన్యాయం చేశారని ఆ వృద్ధ మహిళ బోరున విలపిస్తూ కన్నీటితో కలెక్టర్‌కి విజ్ఞప్తి చేసింది.. తమ సమస్యను పరిష్కరించాలని వేడుకుంది..


భూ కబ్జాలపై సీనియర్ కాంగ్రెస్ నేత జేమ్స్ ఆగ్రహం..

## తూములు మూసేసి..! రైతులకు అన్యాయం..

కొందరు రియల్ ఎస్టేట్ మాఫియాతో చేతులు కలిపిన ఇరిగేషన్ అధికారుల దాష్టికం, చెరువు తూములను మూసేసి రైతులకు అన్యాయం చేశారని, బౌరంపేట్‌కి చెందిన బీజేపీ నేత పీసరి కృష్ణారెడ్డి భూ భారతి సదస్సులో ఆరోపించాడు.. బౌరంపేట్, మల్లంపేట్, పలు పరిసర గ్రామల చెరువుల తూములను సిమెంట్ కాంక్రీట్‌తో మూసేసి, చెరువు నీరు బయటికి వెళ్ళకుండా, శిఖం పట్టా భూముల వ్యవసాయ దారులకు అన్యాయం చేస్తున్నారని కృష్ణారెడ్డి కలెక్టర్‌కి ఫిర్యాదు చేశాడు.. చెరువు తూములు మూత పడటంతో..! కట్టు కాలువలు కూడా కబ్జాదారుల గుప్పిట్లో ఉన్నాయని ఆరోపించారు.. మరోవైపు లేఅవుట్ మీదుగా వెళ్ళిన కట్టు కాలువలను చిన్నాభిన్నం చేసి, ఖరీదైన విల్లాలు నిర్మించారని రెవెన్యూ, ఇరిగేషన్ సర్వేలు నిర్వహించిన, నివేదికలను కార్యాలయంలో భద్రంగా దాచిపెట్టారు.. మరికొన్ని చెరువుల్లో నీరు బయటకు వెల్లకుండా, చట్టంలోని లొసుగులతో, వెంచర్ నిర్వాహకులకు సహకరించే ధోరణితో తూములు మూసేనట్లు ఆరోపణలు లేకపోలేదు..! దీంతో చెరువులోని నీరు నిలకడగా ఉండటం వలన, చెరువులు మురికి కూపంగా తయారవుతున్నాయి.. మరికొన్ని చెరువులు అధికారుల వైఫల్యంతో పలు కాలనీల డ్రైనేజీ మొత్తం చెరువుల్లో కలిపి దుర్గంధంతో కొత్త సమస్య ఉత్పన్నమవుతుంది..


చెరువు తూముల మూసివేతతో రైతులు ఇబ్బందులపై పీసరి కృష్ణారెడ్డి..


బౌరంపేట్ 472 ప్రభుత్వ భూమి అంటూ గుంజుకున్నారని కాంగ్రెస్ నేత చింతకింది సురేష్..

## కోస్తాంధ్ర మహిళకు డబుల్ రిజిస్ట్రేషన్ సమస్య..

ధరణీ స్థానంలో తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో..! అధికారుల దృష్టికి సమస్యలు కుప్పలు తెప్పలుగా వస్తున్నాయి.. దుండిగల్ మండలం దూలపల్లిలో నివాసం ఉండే ఓ మహిళ కుటుంబం, ఆంధ్రప్రదేశ్ కోస్తప్రాంతం నుండి 25 ఏళ్ళక్రితం హైదరాబాద్ దూలపల్లికి వచ్చారు.. 2004లో తను 36 గుంటల స్థలం కొనుగోలు చేసుకున్నట్లు సదస్సులో కలెక్టర్‌కి విన్నవించుకుంది.. రియల్ ఎస్టేట్ భూంకి రెక్కలు రావడంతో 2014 నుండి సమస్య మొదలైందని ఆవేదన వ్యక్తం చేసింది.. తాను భూమి కొనుగోలు చేసే క్రమంలో, సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి, భూమి పరిస్థితిని తెలుసుకున్నాకనే, అధికారుల పట్టాభూమి అని చెప్పారని ఆతర్వాత, డబుల్ సర్వే నెంబర్ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.. తెలంగాణ రాష్ట్రంలో ఇంత దారుణంగా కబ్జాలకు పాల్పడతారని ఊహించలేదని, తమ కోస్తాంధ్ర ప్రాంతంలో ఇలాంటివి ఉండవని అసహనం వ్యక్తం చేసింది..

# పేరుకు భారత్ సమ్మిట్.. ఒక్క భరతుడు రాలేదు: రేవంత్ రెడ్డి భారత్ సమ్మిట్‌పై కేఏ పాల్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'పేరుకు భారత్ సమ్మిట్, కానీ ఒక్క భరతుడు రాలేదు' అంటూ సదస్సు నిర్వహణ తీరుపై ఆయన పలు ఆరోపణలు చేశారు. ఈ సమ్మిట్ కోసం ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని తెలిసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు. దాదాపు 200 దేశాల నుంచి అధ్యక్షులు, ప్రధానమంత్రులను ఈ సదస్సుకు ఆహ్వానించారని, అయితే వారిలో ఒక్కరు కూడా హాజరు కాలేదని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, ప్రపంచ ప్రఖ్యాత సెలబ్రిటీలు గానీ, వేల సంఖ్యలో ఉన్న బిలియనీర్లు గానీ ఎవరూ ఈ సదస్సు వైపు కన్నెత్తి చూడలేదని పాల్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి 'భారత్ సమ్మిట్' అని పేరు పెట్టడంపైనా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పేరులో 'భారత్' ఉన్నా, ఒక్క 'భరతుడు' కూడా సదస్సుకు రాలేదని ఎద్దేవా చేశారు. ఇది 'భారత్ సమ్మిట్' కాదని, కేవలం 'కాంగ్రెస్ సమ్మిట్' అని విమర్శించారు. ఇలాంటి సమ్మిట్లతో తెలంగాణ రాష్ట్రాన్ని, దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను 'గ్లోబల్ పీస్ సమ్మిట్' నిర్వహిస్తానని ప్రతిపాదించగా, దానికి రేవంత్ రెడ్డి కూడా అంగీకారం తెలిపారని గుర్తుచేశారు. అందరినీ ఆహ్వానిద్దామని చెప్పిన రేవంత్, ఇప్పుడు ఎవరినీ తీసుకురాలేకపోయారని అన్నారు. తన ఆలోచనను కాపీ కొట్టి, 'పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు' రేవంత్ రెడ్డి వ్యవహరించారని పాల్ మండిపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న సదస్సుకు కొలంబియా దేశానికి చెందిన ఒక మాజీ మంత్రి మాత్రమే వచ్చారని ఆయన తెలిపారు. రాష్ట్రానికి శాంతి కావాలన్నా, పెట్టుబడులు రావాలన్నా 'పాల్ అన్న' రావాలని, తద్వారా పాలన మారాలని వ్యాఖ్యానించారు.

# : సైనిక ఆపరేషన్ల కవరేజీపై ఆంక్షలు: మీడియాకు కేంద్రం కీలక ఆదేశాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**సైనిక కార్యకలాపాలు, భద్రతా దళాల కదలికలకు సంబంధించి ప్రత్యక్ష ప్రసారాలు చేయవద్దని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ మీడియా సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

టీవీ ఛానళ్లు, వార్తా సంస్థలు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియా వినియోగదారులు సహా అందరూ రక్షణ, భద్రత సంబంధిత అంశాలపై వార్తలు ఇచ్చేటప్పుడు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రస్తుత చట్టాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించింది. ముఖ్యంగా సైనిక చర్యలు జరుగుతున్నప్పుడు ప్రత్యక్ష దృశ్యాలను ప్రసారం చేయడం, సున్నిత ప్రాంతాల నుంచి లైవ్ రిపోర్టింగ్ ఇవ్వడం, 'వర్గాల సమాచారం' పేరుతో వివరాలు వెల్లడించడం వంటివి చేయరాదని స్పష్టం చేసింది. ఇలాంటి సున్నితమైన ఆపరేషన్ల వివరాలను ముందుగానే బయటపెట్టడం వల్ల శత్రు మూకలకు సమాచారం అందే ప్రమాదం ఉందని, ఇది ఆపరేషన్ల సమర్థతకు, భద్రతా సిబ్బంది ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో కార్గిల్ యుద్ధం, 26/11 ముంబై దాడులు, కాందహార్ విమాన హైజాక్ వంటి సమయాల్లో మీడియా కవరేజీ వల్ల జాతీయ ప్రయోజనాలకు నష్టం వాటిల్లిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

ఒకేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్స్ (సవరణ) నిబంధనలు-2021లోని రూల్ 6(1)(పి) ప్రకారం భద్రతా దళాలు నిర్వహించే ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల ప్రత్యక్ష ప్రసారాలను నిషేధించినట్లు మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. ఆపరేషన్ పూర్తయ్యే వరకు ప్రభుత్వం నియమించిన అధికారి ఇచ్చే సమాచారాన్ని మాత్రమే ప్రసారం చేయాలని పేర్కొంది. ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## గుజరాత్‌లో 1000మంది బంగ్లాదేశీయులు అరెస్ట్..



**హైదరాబాద్ పెన్ పవర్:**అక్రమవలదారుల ఏరివేత ఆపరేషన్ ప్రారంభించింది గుజరాత్ ప్రభుత్వం..అహ్మదాబాద్, సూరత్ నగరాల్లో జరిపిన వేర్వేరు ఆపరేషనల్లో గుజరాత్ లో అక్రమంగా ఉంటున్న పిల్లలు, మహిళలతో సహా1000మంది బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్నారు. హోంమంత్రి హర్ష్ సింఘ్వీ ఆదేశాలకు రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశ వలసదారుల కట్టడి లక్ష్యంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు గుజరాత్ పోలీసులు. అహ్మదాబాద్ లో 890మంది, సూరత్ లో 134 మంది అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులను అరెస్ట్ చేసినట్లు హోంమత్రి హర్ష్ సింఘ్వీ తెలిపారు. అరెస్టు చేసిన అక్రమ వలసదారులలో పురుషులు, మహిళలు, పిల్లలు కూడా ఉన్నారని రెండు నగరాల్లోని వివిధ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. అక్రమ వలసదారులకు ఆశ్రయం కల్పించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. దేశంలో ప్రవేశించేందుకు పశ్చిమబెంగాల్ నుంచి నకిలీ గుర్తింపుకార్డులు సంపాదించారని పోలీసులు నిర్ధారించారు. వీరిలో చాలామంది అనేక నేరాల్లో పాల్పంచుకున్నట్లు మంత్రి తెలిపారు. డ్రగ్స్ సరఫరా, హ్యూమన ట్రాఫికింగ్ లో పాలు పంచుకున్నారని అన్నారు. ఇటీవల అరెస్ట్ అయిన నలుగురు బంగ్లాదేశీయుల్లో ఇద్దరు అల్ ఖైదా స్లీపర్ సెల్స్ లో పనిచేశారని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు,గుజరాత్‌కు చేరుకోవడానికి వారు ఉపయోగించిన నకిలీ పత్రాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు మంత్రి హర్ష్ సింఘ్వీ.

## పాతతరం ముగిసింది..యువత రాజకీయాల్లోకి రావాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**పాతతరం రాజకీయం అంతరించిపోయింది. ఇప్పుడంతా యంగ్ అండ్ న్యూ పాలిటిక్స్ నడుస్తున్నాయి..యువత రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. శనివారం (ఏప్రిల్ 26) నోవాటెల్ లో జరుగుతున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న రాహుల్ గాంధీ దేశ రాజకీయాలు, ప్రజాస్వామ్యం, దేశం, ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీకున్న ప్రేమ, ప్రజలకు ఏం చేయాలని పార్టీ అనుకుంటుందో వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య రాజకీయాల్లో చాలా మార్పులొచ్చాయి. గడిచిన పదేళ్లలో దేశంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు.. ప్రభుత్వ పాలసీలపై లోతుగా చర్చించాల్సి ఉందన్నారు. చట్టసభల్లో విపక్షాలకు మాట్లాడే అవకాశం కూడా రావడం లేదన్నారు. విపక్షాలు తమ గొంతు వినిపించేందుకు కొత్త వేదికలు వెతుక్కోవాల్సి వస్తుందన్నారు రాహుల్ గాంధీ. పాతతరం రాజకీయం అంతరించి పోయింది. ఇప్పుడంతా యంగ్ అండ్ న్యూ పాలిటిక్స్ నడుస్తున్నాయి. రాజకీయాల్లోకి కొత్త తరం(యువత ) రావాల్సిన అవసరం ఉందన్నారు రాహుల్ గాంధీ. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర మొదట్లో నాతో కొద్ది మంది మాత్రమే ఉన్నారు.. రోజులు గడుస్తున్న కొద్దీ నాతో వేలాది మంది నడిచారన్నారు. ప్రజలతో కమ్యూనికేట్ అయ్యేందుకు ప్రయత్నించాను సక్సెస్ అయ్యాను అన్నారు. మేం దేశ ప్రజలకు ప్రేమను పంచేందుకు పాదయాత్రను మొదలు పెట్టాం.. "విద్వేశాల బజారులో ప్రేమ దుకాణం తెరిచామన్నారు" రాహుల్ గాంధీ. దేశంలో మహిళలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు.. ఇప్పుడు సమస్యల పరిష్కారానికి ప్రజలే మార్గం చూపిస్తున్నారు అని రాహుల్ గాంధీ అన్నారు. రాజకీయాలు కూడా ప్రజల ఇష్టానుసారంగానే ఉండాలన్నారు.

# గులాబీ రజతోత్సవ సంబురం

- మొదటి పేజీ తరువాయి

ద్వారా తిరిగి సత్తా చాటేందుకు సన్నద్ధమైంది. పార్టీ అధినేత కేసీఆర్ ఆదివారం సాయంత్రం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే భారీ బహిరంగసభలో ప్రసంగించడం ద్వారా కార్యకర్తలను తిరిగి కార్యోన్ముఖులను చేయనున్నారు.గులాబీ దళం ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతం చేసే దిశగా పనిచేస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరుసగా రెండు దఫాలు విజయాలతో అధికారం చేపట్టి.. మూడోసారి ఓటమి చెందిన భారాస.. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ప్రతిపక్ష పాత్రలో భాగంగా.. ముఖ్యనాయకులు ప్రభుత్వంపై పోరాటంలో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు దగ్గరయ్యేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారు. రజతోత్సవ బహిరంగసభ భారాస మళ్లీ తన వైభవాన్ని పొందడానికి ఓ మైలురాయి కాగలదని పార్టీ నేతలు ఆశిస్తున్నారు.

**ఆది నుంచీ వ్యూహాత్మకంగానే..**

తెరాస రాజకీయ ప్రస్థానంలో కేసీఆర్ ప్రతి అడుగూ వ్యూహాత్మకంగానే సాగింది. 2001లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి.. తిరిగి సిద్దిపేట నుంచి గెలుపొంది తెలంగాణ భావ వ్యాప్తికి బీజం వేశారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వంటి మేధావుల సహకారంతో.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రాధాన్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఉద్యమ పార్టీగా తెరాస గుర్తింపు పొందింది. 2014లో రాష్ట్రాన్ని సాధించేదాకా అనేక రాజకీయ ఎత్తుగడలతో ఉద్యమాన్ని నడిపింది. 2004లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని పోటీ చేయడమే కాకుండా ప్రభుత్వంలోనూ చేరింది. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి ఆందోళనల ద్వారా ఒత్తిడి పెంచింది. 2009 ఎన్నికల్లో తెలుగుదేశంతో పొత్తు పెట్టుకొని పోటీ చేసింది. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, తెలంగాణ కోసం రాజకీయ జేఏసీ ఏర్పాటు, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటించడం, 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ పార్లమెంటు చట్టం చేయడంతో ఉద్యమ దశ ముగిసింది.

**పునరుత్తేజం కల్పించే దిశగా..**

తెరాసతో పాటు కాంగ్రెస్, భాజపా, సీపీఐ ఇలా అన్ని ప్రధాన పార్టీలు తెలంగాణ రాష్ట్రం కోసం ఆయా పార్టీల నేతలపై ఒత్తిడి పెంచాయి. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమ
పార్టీగా తెరాసకే రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారు. రెండోసారి 2018 ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన తెరాస.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను కోల్పోయింది. ఈ ఎన్నికలకు ముందే మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో విస్తరించడానికి ప్రత్యేక కమిటీలు నియమించడం, సభలు ఏర్పాటు చేయడం ద్వారా జాతీయ పార్టీగా రూపాంతరం చెందేందుకు తెరాస.. భారాసగా మారింది. తర్వాత జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోవడం పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశకు గురిచేసింది.


అయితే కొద్ది రోజులకే పార్టీ నాయకత్వం ప్రత్యేకించి.. కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు ప్రభుత్వ విధానాలపై పోరా టంలో నిమగ్నమయ్యారు. అంశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించడం, ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం ద్వారా తమ పార్టీ యంత్రాంగాన్ని చురుగ్గా ఉంచే ప్రయత్నం చేశారు. రజతోత్సవ సభకు సన్నాహకంగా ఇప్పటికే కేసీఆర్ అన్ని జిల్లాల నాయకులతో సమావేశాలు నిర్వహించారు. కేటీఆర్, హరీశ్‌రావులు పలు నియోజకవర్గాల్లో పర్యటించి శ్రేణులను సన్నద్ధం చేశారు. ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు కూడా పలు నియోజకవర్గాల్లో పాల్గొన్నారు.

## “నేను ఇండియా కోడల్ని ఇక్కడే ఉండనివ్వండి”..
## ప్రధాని మోదీకి సీమాహైదర్ రిక్వెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** సీమా హైదర్.. ఈమె గురించి మనందరికి తెలుసు..పాకిస్తాన్ నుంచి ఇండియాకు వచ్చి యూపీ యువకుడిని పెళ్లాడిన పాకిస్తాన్ జాతీయురాలు. అప్పట్లో ఈమె ప్రేమ కథ బాగా పాపులర్ అయింది. ప్రస్తుతం పిల్లలు, భర్తతో కలిసి యూపీలో జీవిస్తోంది. అయితే పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తానీయులకు భారత్ వీసాలు రద్దు చేయడంతో సీమా హైదర్ పరిస్థితి డైలమాలో పడింది. తనను పాకిస్తాన్ కు పంపిస్తారేమోనని భయపడుతోంది. ఈ క్రమంలో ప్రధాని మోదీ, యూపీ సీఎం యోగికి రిక్వెస్ట్ చేస్తూ ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.
సీమా హైదర్.. ప్రధాని మోదీకి, యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ కు , కేంద్ర హోంశాఖకు ఓ రిక్వెస్ట్ చేసింది..తాను ఒకప్పుడు పాకిస్తాన్ జాతీయురాల్ని.. కానీ ఇప్పుడు భారతీయుల కోడల్ని..నేను మతం మార్చుకొని నా భర్తలో హాయిగా ఉంటున్నాను. దయచేసి నన్ను ఇండియానుంచి పంపించొద్దు అంటూ కేంద్రాన్ని రిక్వెస్ట్ చేస్తూ విడుదల చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సీమా హైదర్.. పాకిస్తాన్ లోని సింధుప్రావిన్స్ కు చెందిన మహిళ. సోషల్ మీడియాలో పరిచయమైన ఇండియన్ యువకుడి
ప్రేమలోపడింది.. 2023లో సరిహద్దులు దాటి వచ్చి ఆ యువకుడిని పెళ్లి చేసుకుంది. పిల్లలు, భర్తతో ఇండియాలో కాపురం చేసుకుంటున్న సీమా హైదర్.. పాకిస్తానీయులకు వీసాల రద్దు ప్రకటనతో ఆందోళన చెందుతోంది. ఈ క్రమంలో ఆమె సోషల్ మీడియా వేదికగా కేంద్రానికి విజ్ఞప్తిచేసింది.
“నేను పాకిస్తాన్ కు వెళ్లాలని అనుకోవడం లేదు. ఇండియాలో ఉంటాను. దయచేసి నన్ను ఇక్కడే ఉండనివ్వండి అని ప్రధాని మోదీ, యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ కు రిక్వెస్ట్ చేస్తూ మాట్లాడిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. యూపీకి చెందిన మీనా అనే హిందూ వ్యక్తి పెళ్లాడిన సీమా హైదర్.. హిందు మతాన్ని స్వీకరించింది. ప్రస్తుత గందరగోళ పరిస్థితుల్లో సీమా హైదర్ కు కేంద్రం న్యాయం చేస్తుందని ఆశిస్తున్నామని ఆమె తరపు న్యాయవాది ఆశాభావం వ్యక్తం చేశారు.

## రక్షణ మంత్రితో.. ఆర్మీ చీఫ్ భేటీ :
## యుద్ధానికి డేట్, టైం ఫిక్స్ అయ్యిందా..?



**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్,పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి.భారత్ ,పాక్ లో తాజా పరిమాణాలు చూస్తే దాదాపు యుద్ధం ప్రారంభమైనట్టే కనిపిస్తోంది. ఢిల్లీ పరిణామాలు వేగంగా.. చకచకా జరిగిపోతున్నాయి. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత ప్రతికారం తప్పదని ప్రధాని మోదీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అందరితో చర్చలు వేగంగా జరుగుతున్నాయి. ఆల్ పార్టీ మీటింగ్ లో అన్ని పార్టీలు ఏ చర్య తీసుకున్నా సిద్ధం అని ప్రకటించాయి. ఈ క్రమంలోనే.. 2025, ఏప్రిల్ 26వ తేదీ ఉదయం ఇండియన్ ఆర్మీ ఓ వీడియో రిలీజ్ చేసింది. దేనికైనా. ఎప్పుడైనా సిద్ధంగా అని.. ఇదే క్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో భేటీ అయ్యారు ఇండియన్ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది.. వీరి భేటీ గంటకుపైగా నడిచింది. దీంతో పాకిస్తాన్ పై ఇండియా యుద్ధానికి సర్వం సిద్ధం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇండియన్ ఆర్మీ వీడియో తర్వాత.. వీరి భేటీ జరగటం చూస్తుంటే.. పాక్ పై యుద్ధానికి డేట్, టైం ఫిక్స్ అయ్యిందా.. ఈ విషయంపైనే వీళ్లు చర్చించారా అనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ కు సింధు జలాలను భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. అయితే ఉగ్రవాదులకు సపోర్టు చేస్తున్న పాకిస్తాన్ సింధు జలాలను నిలిపివేయడంపై అహంకారంతో సవాల్ విసురుతోంది. యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నాం అన్నట్లు వ్యవహరిస్తోంది. మరోవైపు నిన్న జమ్మూకాశ్మీర్ లో పర్యటించిన భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది.

(శనివారంఏప్రిల్ 26) రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ తో భేటీ అయ్యారు. మరో వైపు ఏప్రిల్ 22 పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్ మధ్య అన్ని దౌత్య సంబంధాలు తెగిపోయాయి. ఉగ్రదాడికి సంబంధం ఉన్న టెర్రరిస్టులను పాక్ ప్రేరేపించిందని నిర్ధారణకు వచ్చిన భారత్..
ముష్కరులను ప్రోత్సహిస్తున్న పాక్ పై ప్రతీకార చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా భారత నావీలో అత్యంత శక్తివంతమైన %×చీూ% విక్రాంత్ ను రంగంలోకి దింపింది. ఐఎన్ ఎస్ విక్రాంత్ పాక్ జలాలవైపు మోహరించింది. ఎల్ వోసీ వెంట కాల్పులకు తెగబడిన పాక్ సైనికుల ను తరమికొట్టింది. మరోవైపు కాశ్మీర్ లో తిష్టవేసిన టెర్రరిస్టుల ఏరివేత భారత్ ఆర్మీ ఏరివేత మొదలు పెట్టింది.. ఈ క్రమంలో తాజాగా శనివారం రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది భేటీ కావడంతో దాదాపు యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయని తెలుస్తోంది.

# బంగారం కొనాలనుకుంటున్నారా? అక్షయ తృతీయ ప్రాముఖ్యత ఇదే!

**హైదరాబాద్ పెన్ పవర్:**హిందువులు, జైనులు అత్యంత పవిత్రంగా భావించే పండుగల్లో అక్షయ తృతీయ ఒకటి. దీనిని అక్తి లేదా అఖా తీజ్ అని కూడా పిలుస్తారు. ఈ సంవత్సరం అక్షయ తృతీయ పర్వదినం ఏప్రిల్ 30వ తేదీ, బుధవారం నాడు రానుంది. హిందూ క్యాలెండర్ ప్రకారం, వైశాఖ మాసం శుక్ల పక్షంలోని మూడవ రోజైన (తదియ తిథి) ఈ దినాన్ని అత్యంత శుభప్రదమైన రోజులలో ఒకటిగా పరిగణిస్తారు.
అందుకే అక్షయ తృతీయ రోజున వివిధ జ్యువెల్లరీ కంపెనీలు అద్భుతమైన ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. డిస్కౌంట్లు, మేకింగ్ ఛార్జీలపై తగ్గింపు ధరలు తదితర ప్రయోజనాలను కొనుగోలుదారులకు అందిస్తుంటాయి. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన అక్షయ తృతీయ ప్రాముఖ్యతను తెలుసుకుందాం..



**అక్షయ తృతీయ ప్రాముఖ్యత**

సంస్కృతంలో 'అక్షయ' అంటే 'శాశ్వతమైనది' లేదా 'క్షయం లేనిది' అని అర్థం. 'తృతీయ' అంటే మూడవ తిథి. ఈ రోజున ప్రారంభించిన ఏ పని అయినా, చేసిన పెట్టుబడి అయినా అనంతమైన శ్రేయస్సు, అదృష్టాన్ని తెచ్చిపెడతాయని ప్రజలు బలంగా విశ్వసిస్తారు. ముఖ్యంగా ఈ రోజు బంగారం కొనడం ఒక ముఖ్యమైన సంప్రదాయం. బంగారాన్ని సంపదకు, భద్రతకు చిహ్నంగా భావించి కొనుగోలు చేస్తుంటారు. ఈ రోజున బంగారం లేదా ఇతర విలువైన వస్తువులు కొనుగోలు చేస్తే, కుటుంబానికి సంపద, సౌభాగ్యం కలుగుతాయని నమ్మకం.
అక్షయ తృతీయకు పౌరాణికంగా ఎంతో ప్రాధాన్యత ఉంది. అనేక ముఖ్యమైన సంఘటనలు ఈ రోజే జరిగాయని పురాణాలు చెబుతున్నాయి. నాలుగు యుగాలలో రెండవదైన త్రేతాయుగం ఈ రోజే ప్రారంభమైందని ఒక నమ్మకం. శ్రీ మహావిష్ణువు ఆరో అవతారమైన పరశురాముడు జన్మించింది కూడా ఈ రోజేనని చెబుతారు. మహాభారత గ్రంథ రచయిత అయిన వేదవ్యాస మహర్షి, గణేశుడికి మహాభారతాన్ని చెప్పడం ప్రారంభించింది కూడా ఈ పవిత్ర దినాన అని ఒక కథనం.
శ్రీకృష్ణుడు తన చిన్ననాటి స్నేహితుడైన కుచేలుడిని కలిసింది కూడా అక్షయ తృతీయ నాడేనని అంటారు. పవిత్ర గంగా నది స్వర్గం నుంచి భూమిపైకి దిగివచ్చింది కూడా ఇదే రోజని మరో విశ్వాసం ఉంది.
అక్షయ తృతీయ రోజున భక్తులు ఉపవాసం ఉంటారు. శ్రీ మహావిష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పసుపు, కుంకుమలతో కలిపిన అక్షతలను స్వామికి సమర్పిస్తారు. విష్ణువు, గణపతి ఇతర దేవతలకు నైవేద్యాలు తయారు చేసి సమర్పిస్తారు. సంపదలకు అధిపతి అయిన కుబేరుడిని పూజించడం కూడా శుభప్రదంగా భావిస్తారు.ఈ రోజును అత్యంత శుభప్రదంగా పరిగణించడం వల్ల, అనేక మంది బంగారం, వెండి వస్తువులను కొనుగోలు చేస్తారు. వివాహాలు చేసుకోవడానికి కూడా ఈ రోజు అనుకూలమైనదిగా భావిస్తారు.
అంతేకాకుండా, దానధర్మాలు చేయడం అక్షయ తృతీయ ఆచారంలో ముఖ్యమైన భాగం. పేదలకు ధాన్యం, వస్త్రాలు, ఇతర నిత్యావసర వస్తువులను దానం చేయడం ద్వారా విష్ణుమూర్తి అనుగ్రహం లభిస్తుందని భక్తులు నమ్ముతారు. ఈ విధంగా అక్షయ తృతీయను భక్తి శ్రద్ధలతో, దానధర్మాలతో ఆచరించడం వల్ల శాశ్వత పుణ్యఫలం, సిరిసంపదలు కలుగుతాయని ప్రగాఢ విశ్వాసం.

## భారత్ నీళ్లు ఆపేస్తుందా?: సొంత ప్రభుత్వంపై పాకిస్థాన్ నెటిజన్ల వ్యంగ్యాస్త్రాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకుంటున్న కఠిన చర్యలు, సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత వంటి నిర్ణయాల నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం ఎదురుదాడికి దిగుతుంటే, అక్కడి సామాన్య పౌరులు మాత్రం తమ ప్రభుత్వంపైనే సోషల్ మీడియా వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. దేశంలోని ఆర్థిక దుస్థితి, కనీస వసతుల కొరతను ఎత్తిచూపుతూ తమ అసంతృప్తిని, నిరాశను హాస్యం, మీమ్స్ రూపంలో వెళ్లగక్కుతున్నారు.జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. దీనికి ప్రతిగా భారత్ సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేస్తున్నట్లు సూచనప్రాయంగా తెలిపింది. దీనిపై పాక్ రక్షణ మంత్రితో పాటు పలువురు నేతలు తీవ్రంగా స్పందించారు. సింధూ నదిలో ప్రతీ నీటి చుక్కా తమదేనని, నీళ్లు ఆపితే నదుల్లో రక్తం పారుతుందని హెచ్చరించారు.అయితే, ఈ హెచ్చరికలపై పాక్ నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. "భారత్ నీళ్లు ఆపేస్తుందా? అసలు మాకు నీటి సరఫరానే సరిగా లేదు", "మమ్మల్ని చంపేస్తారా? మా ప్రభుత్వం మమ్మల్ని రోజూ చంపుతూనే ఉందిగా!", "లాహోర్ తీసుకుంటారా? అరగంటలోనే అక్కడ ఏమీ లేదని మీరే తిరిగి ఇచ్చేస్తారు" అంటూ కొందరు తమ ఆవేదనను వ్యంగ్యంగా వెలిబుచ్చారు.మరో నెటిజన్, ఓ వ్యక్తి స్నానం చేస్తుండగా సబ్బు కళ్లల్లో పడి నీళ్లు ఆగిపోయిన ఫోటోను షేర్ చేస్తూ "భారత్ నీళ్లు వదులు" అని రాసుకొచ్చాడు. పెరుగుతున్న ధరలు, గ్యాస్ కోతలను ఉద్దేశిస్తూ, "యుద్ధం చేయాలనుకుంటే రాత్రి తొమ్మిది లోపే ముగించండి, ఆ తర్వాత గ్యాస్ సరఫరా ఉండదు" అని కొందరు, "మేం పేద దేశంతో పోరాడుతున్నామని వారికి తెలియాలి" అంటూ మరికొందరు వ్యాఖ్యానించారు. కాగితపు అట్టలతో ఫైటర్ జెట్‌లా తయారు చేసిన బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ఫోటోను షేర్ చేస్తూ పాక్ వైమానిక దళాన్ని ట్రోల్ చేస్తున్నారు. ఈ మీమ్స్, జోకులు పాకిస్థాన్‌లో నెలకొన్న క్షేత్రస్థాయి పరిస్థితులకు, ప్రజల అసంతృప్తికి అద్దం పడుతున్నాయి.




## అన్ని మీడియా ఛానెళ్లకు కేంద్రం హెచ్చరిక..రక్షణ,భద్రతదళాల కార్యకలాపాల లైవ్ ప్రసారం చేయొద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:**అన్ని మీడియా ఛానెళ్లకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా రక్షణ,మ భద్రతా దళాల కదలికలకు సంబంధించిన ఎటువంటి లైవ్ ప్రసారం చేయకూడదని తెలిపింది. వార్తా సంస్థలు, డిజిటల్ ప్లాట్ ఫాంలు, టీవీ నెట్ వర్క్ లు, సోషల్ మీడియా వినియోగదారులు అందరికి ఈ హెచ్చరికలు వర్తిస్తాయని తెలిపింది. రక్షణ, భద్రతా దళాల సమాచారం బహిర్గతం అయితే ప్రత్యర్థులకు సాయపడుతుంది.. భద్రతా సిబ్బందికి హాని కలిగేఅవకాశం ఉందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కార్గిల్ యుద్ధం, 26/11, కాందహార్ హైజాక్ వంటి గత సంఘటనలు ప్రసారం చేయడం ద్వారా చాలా నష్టం జరిగింది. కాబట్టి అన్ని మీడియా ఛానెళ్లు మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు పాటించాలని కోరింది. కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్‌ల (సవరణ) రూల్స్, 2021లోని రూల్ 6(1)(పి)కి కట్టుబడి ఉండాలని సమాచార ,ప్రసార మంత్రిత్వ శాఖ ఇప్పటికే అన్ని టీవీ ఛానెళ్లకు సూచనలు జారీ చేసింది. ఉల్లంఘిస్తే చర్యలు చేపడతామని హెచ్చరించింది. జాతీయ భద్రత దృష్ట్యా భద్రతా బలగాలు చేస్తున్న ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ,కదలికలను ప్రత్యక్ష ప్రసారం చేయవద్దని, ఆపరేషన్ ముగిసే వరకు మీడియా కవరేజిని ప్రభుత్వంచే నియమించబడిన అధికారి ఇచ్చిన సమాచారం మాత్రమే ప్రసారం చేయాలని కోరింది.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్కౌంటర్..

**దాదాపు 30 మందికి పైగా మావోయిస్టులు మృతి**

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ- ఛత్తీస్గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలో బాంబుల వర్షం కురుస్తోంది. హెలీకాప్టర్లతో కర్రెగుట్టపై భద్రత దళాలు కాల్పులు జరిపాయి. అధునాతన ఆయుధాలతో శాటిలైట్స్, డ్రోన్స్ను ఉపయోగిస్తూ మావోయిస్టులపై పైనుంచి బాంబుల వర్షం కురిపిస్తునాయి. తాజాగా జరిగిన ఎన్కౌంటర్లో 38 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. కర్రెగుట్టలో మావోయిస్టులను మూడువైపులా భద్రత దళాలు చుట్టు ముట్టాయి. మావోయిస్టుల కోసం దాదాపు పదివేల మంది భద్రతా బలగాలతో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది.

## కరెంట్ షాకు తో పెయింటర్ మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** పెయింటింగ్ పనులు చేస్తున్న పెయింటర్ కు హై టెన్షన్ విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై ఘటన స్థలంలోనే మృతి చెందిన ఘటన ఏలూరు ఒకటో పట్టణ పరిధిలో సుబ్రహ్మణ్యం కాలనీలో శనివారం చోటుచేసుకుంది. మృతుడు పోతునూరు కు చెందిన లింగాల పరశురాం (31) గా గుర్తించారు. బ్యాంకు ఉద్యోగి ముత్తయ్య ఇంట్లో పని చేస్తూ ఉండగా ఈ ఘటన జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్-పాక్ యుద్ధం మొదలైనట్టేనా..?

## LoC దగ్గర బంకర్లలోకి వెళ్లిపోతున్న ప్రజలు

**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఘటన తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఎల్?ఓసీ దగ్గర యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. నియంత్రణ రేఖ సమీపంలోని కర్మర్హ్వా గ్రామంలో ప్రజల రక్షణ కోసం ప్రభుత్వం నిర్మించిన బంకర్లను స్థానికులు శుభ్రం చేసుకుంటున్నారు. యుద్ధాలు జరిగే సమయంలో ప్రజలు ఆ బంకర్లలోకి వెళ్లిపోయి తలదాచుకుంటారు. గతంలో పాక్, ఇండియా భద్రతా బలగాల మధ్య కాల్పులు జరిగిన సమయంలో ఈ బంకర్లలోకే పోయి తలదాచుకున్నామని, పహల్గాం ఘటన దురదృష్టకరమని కర్మర్హ్వా గ్రామస్తుల్లో ఒకరు మీడియాతో చెప్పారు. కర్మర్హ్వా గ్రామస్తుల్లో మరొకరు మాట్లాడుతూ.. బంకర్లు ఉన్న విషయం మర్చిపోయి ఈ మధ్య ప్రశాంతంగా బతుకుతున్నామని.. ఇప్పుడు మళ్లీ బంకర్లను శుభ్రం చేసుకుని వాటిల్లో తలదాచుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. కశ్మీర్ లోయలో శాంతియుత పరిస్థితులను కర్మర్హ్వా గ్రామస్తులు ఆకాంక్షించారు. పరిస్థితులు అనుకూలంగా లేకపోతే ఏ క్షణమైనా బంకర్లలోకి వెళ్లిపోతామని కర్మర్హ్వా గ్రామస్తులు చెప్పారు.



పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్తాన్ బార్డర్?లో టెన్షన్ నెలకొంది. ఇండియా పైకి ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాకిస్తాన్ ఇప్పుడు బార్డర్?లో కాల్పులతో కవ్వింపు చర్యలకు దిగుతున్నది. ఎల్ఓసీ వెంబడి భారత పోస్టుల వైపు నిరంతరం కాల్పులు కొనసాగిస్తుండగా.. మన బలగాలు దీటుగా తిప్పికొడుతున్నాయి. పహల్గాంలో అమాయక టూరిస్టులను బలి తీసుకున్న టెర్రరిస్టుల ఏరివేత కోసం ఇండియన్ ఆర్మీ వేటను ముమ్మరం చేసింది. జమ్మూకాశ్మీర్?లోని అన్ని ప్రాంతాలను అణువణువూ జల్లెడ పడుతున్నది. శుక్రవారం ఉదయం బందిపొరాలో జరిగిన ఎన్?కౌంటర్?లో లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లిని బలగాలు మట్టుబెట్టాయి.

అరేబియా సముద్రంలో ఇప్పటికే ఐఎన్ఎస్ సూరత్ నుంచి మిసైల్ టెస్ట్ చేసిన ఇండియన్ నేవీ.. తాజాగా ఐఎన్ఎస్ విక్రాంత్?ను రంగంలోకి దింపింది. రాజస్థాన్?లో మన ఆర్మీ యుద్ధ ట్యాంకులతో విన్యాసాలు నిర్వహించింది. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు రెడీగా ఉన్నామని పాకిస్తాన్?కు హెచ్చరికలు పంపింది. టెర్రరిస్టులు నరమేధానికి పాల్పడిన బైసరన్ స్పాట్?ను ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పరిశీలించారు. జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో భేటీ అయి తాజా భద్రతా పరిస్థితిపై ఆయన రివ్యూ నిర్వహించారు.

# ఆ విషయాల్లో మేం వారితో పోటీ పడలేకపోతున్నాం:

## హైదరాబాద్‌లో రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు

భారత్ సమ్మిట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

ప్రతిపక్షాన్ని అణచివేసే దూకుడు రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపణ

కొన్నేళ్ల క్రితం కాంగ్రెస్ పూర్తిగా ఒంటరిగా, చిక్కుకుపోయినట్లు భావించామని వెల్లడి

భారత్ జోడో యాత్ర ద్వారా పాఠాలు నేర్చుకున్నానన్న రాహుల్ గాంధీ

కోపం, భయం, ద్వేషంపై ప్రత్యర్థుల గుత్తాధిపత్యం ఉందని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయాల్లో తమ ప్రత్యర్థులు కోపం, ద్వేషంపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారని, ఆ విషయాల్లో వారితో తమ పార్టీ పోటీ పడలేకపోతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తాను నిన్ననే రావాల్సి ఉన్నా, కశ్మీర్‌కు వెళ్లడం వల్ల రాలేకపోయానని, అందుకు క్షమించాలని కోరారు. దేశంలో ప్రస్తుతం ప్రతిపక్షాన్ని మాట్లాడనివ్వకుండా, అణచివేసే దూకుడు రాజకీయాలు కొనసాగుతున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కొన్నేళ్ల క్రితం తమ పార్టీ పూర్తిగా ఒంటరిగా, రాజకీయంగా చిక్కుకుపోయినట్లు భావించామని ఆయన వెల్లడించారు. తమకు అందుబాటులో ఉన్న మార్గాలన్నీ మూసుకుపోయాయని, మీడియా సహా ఏదీ తమకు అనుకూలంగా లేదని అన్నారు.

ఈ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలోనే తమ పార్టీ చరిత్రను గుర్తుచేసుకుని, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర (భారత్ జోడో యాత్ర) చేయాలని నిర్ణయించుకున్నట్లు రాహుల్ గాంధీ వివరించారు. తాను కశ్మీర్‌లో యాత్రను ముగించినట్లు గుర్తుచేశారు. ఈ పాదయాత్ర ద్వారా తాను ముఖ్యంగా రెండు విషయాలు నేర్చుకున్నానని ఆయన వెల్లడించారు.

"ప్రపంచవ్యాప్తంగా మా ప్రత్యర్థులు కోపం, భయం, ద్వేషంపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారు. ఆ విషయంలో వారితో పోటీ పడటం మా వల్ల కాదు. కోపం, భయం, ద్వేషం విషయంలో వారు ప్రతిసారీ మమ్మల్ని అధిగమిస్తారు, ఓడిస్తారు" అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ నేపథ్యంలో తాము ఎక్కడ, ఎలా పని చేయాలనే అంశాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. తమను తాము నిర్మించుకునే అవకాశం ఎక్కడ ఉందో ఆలోచించామని అన్నారు.

# యుద్ధానికి సిద్ధంగా ఉన్నాం.. చిటికేస్తే చాలు దిగిపోతాం : ఇండియన్ ఆర్మీ ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** దేనికైనా.. ఏ క్షణమైనా సిద్ధంగా ఉన్నాం.. ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉన్నాం.. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉన్నాం అంటూ ప్రకటించింది ఇండియన్ ఆర్మీ. భయం లేదు.. కనికరం లేదు.. మమ్మల్ని ఎవరూ ఆపలేరు.. అది ఎలాంటి భూభాగమైనా.. ఎవరి భూభాగమైనా సరే.. ఎంత కఠినంగా ఉన్నా.. మా లక్ష్యాన్ని దూరం కాదు.. కార్యాచరణ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది.. అంటూ వీడియో రిలీజ్ చేసింది ఇండియన్ ఆర్మీ. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత.. పాకిస్తాన్ పై యుద్ధం చేయాలంటూ.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం చేసుకోవాలంటూ భారతీయుల నుంచి గట్టిగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఎన్నాళ్లు ఈ ఉగ్రదాడులు.. ఎన్నాళ్లు భరించాలి.. ఎన్నాళ్లు ఉపేక్షించాలనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇందుకు తగ్గట్టుగానే.. శత్రువులు కలలో కూడా ఊహించని విధంగా విరుచుకుపడతాం అని.. ప్రతికారం కచ్చితంగా ఉంటుందని.. గట్టిగా గుణపాఠం చెబుతామని ప్రధాని మోదీ సైతం వార్నింగ్ ఇచ్చారు. దేశం మొత్తం.. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు.. అన్ని పార్టీలు యుద్ధానికైనా మద్దతు అంటూ ప్రకటించాయి. ఇప్పటికే పాకిస్తాన్ దేశంతో ఉన్న అన్ని సంబంధాలు కట్ అయ్యాయి. దౌత్య, వాణిజ్య పరంగా తెగదెంపులు జరిగాయి. ఇక మిగిలింది యుద్ధమే.. యుద్ధానికి సిద్ధం అన్న సంకేతాలకు బలం ఇస్తూ.. ఇండియన్ ఆర్మీ విడుదల చేసిన వీడియో ఇప్పుడు ఆసక్తి రేపుతోంది. దేనికైనా సిద్ధంగా ఉన్నాం అంటూ ఇండియన్ ఆర్మీ నుంచి X వేదికగా వీడియో రిలీజ్ కావటంతో.. ఏ క్షణమైనా పాకిస్తాన్ పై ఇండియా యుద్ధం ప్రకటించే అవకాశాలు లేకపోలేదు.. భారత్ సైన్యం కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన తర్వాత.. ఇక మిగిలింది కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటమే..

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న చిన్నమందడి బీఆర్ఎస్నాయకులు

### కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి...

**హైదరాబాద్ పెన్ పవర్:** పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

హైదరాబాదులోని ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కార్యాలయంలో ఎమ్మెల్యే వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

నిరుపేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ పాలనపై నమ్మకం ఏర్పడిందని నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీతోనే లబ్ధి చేకూరుతుందని భావించి తాము బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్లో చేరినట్లు వారు పేర్కొన్నారు .

పార్టీలో చేరిన వారిలో కొమ్ము నరసింహ, కె రమేష్, శివకుమార్, వీ మహేష్, కొమ్ము బాలరాజు, వి గోపాల్, కొమ్ము సురేష్, కొమ్ము రాజకుమార్, కొమ్ము ఆంజనేయులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మణిగిల్ల తిరుపతిరెడ్డి, చిన్నమందడి రవి తదితరులు పాల్గొన్నారు.

## అంతా మా ఇష్టం

### సురక్షితమైన ప్రయాణం మరిచిన యువతరం

**హైదరాబాద్ పెన్ పవర్:** పత్తికొండ పట్టణం, బైపాస్ రోడ్డులో నేటి యువత నాముషిగా ఫీల్ అవుతున్నారు. రహదారి నిబంధనలు పాటించాలంటేనే ఎవరో తమని అజమాయిషీ చేస్తున్నట్లు తలచి అవమానంగా భావిస్తున్న యువత వైఖరి ఆందోళన కల్గిస్తుంది. డ్రైవింగ్ ఇంకా ట్రిపుల్ డ్రైవింగ్ రాంగ్ రూట్లో ప్రయాణం ఇంకా మద్యం సేవించి ప్రయాణం లాంటివి సర్వ సాధారణంగా మారిపోయాయి. రహదారి భద్రత పై సరైన అవగాహన లేకపోవడమో లేకపోతే ఎవరో చెబితే తమెందుకు వినాలనో కారణం ఏదైనా కావచ్చు ఇష్టారీతిగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడుతూ ఇతరులను సైతం ప్రమాదం అంచుకు నెట్టు తున్నారు. నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు ఏరోజుకారోజు పెరిగిపోతున్నాయి. ప్రమాదాల సంఖ్యతోపాటు మరణాల సంఖ్యకూడా అదే రీతిలో పెరిగిపోతుండటం ఆందోళన కలిగించే అంశంగా చెప్పుకోవాలి. నేటి యువతరం విలువైన ప్రాణాలను లెక్క చేయకుండా వాహనాలపై ఇష్టా రాజ్యంగా దూసుకెళ్తున్నారు. కనీస రోడ్డు నిబంధనలను పాటించని విషయాన్ని మరిచిన యువతరం తమ నిర్లక్ష్యమైన డ్రైవింగ్ వల్ల విలువైన ప్రాణాలను గాలికొదిలేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తుంది. రేపటి దేశ నిర్మాణంలో కీలక భూమిక పోషించాల్సిన యువతరం తమ ప్రాణాలను రహదారులకు అర్పిస్తున్న తీరు బాధాకరం. రహదారి భద్రత జాగ్రతలు పాటించకుండా నరకానికి దారులు వెతుక్కునే పనిలో ఉండటం దురదృష్టకరం.

## హైదరాబాద్ లో నలుగురు పాకిస్థానీలకు నోటీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో 4 గురు పాకిస్థానీలకు పోలీసులు నోటీసులు జారీ చేసారు. ఈ నలుగురు షార్ట్ టర్మ్ వీసా (%ాుం%) హోల్డర్స్ గా ఉన్నట్టు గుర్తించారు. ఆదివారం లోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని నోటీస్ లో పోలీసులు పేర్కొన్నారు. హైదరాబాద్ , సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్ లో కలిపి 213 మంది పాకిస్తానీ లు వున్నారు. వీరిలో నలు గురు షార్ట్ టర్మ్ వీసా మినహాయిస్తే మిగతా అందరికీ లాంగ్ టర్మ్ వీసాలు (%ాుం%) ఉన్నట్టు గుర్తించారు. లాంగ్ టర్మ్ వీసా లు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చింది. దీంతో షార్ట్ టర్మ్ వీసా కలిగిన నాలుగు పాకిస్తానీ లకు హైదరాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చారు.

### బీఆర్ఎస్ సభకు ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్ పెన్ పవర్:** వరంగల్, ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సభకు విచ్చేస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కాగా రూట్ మ్యాప్ రూపొందించారు. ఎటువైపు నుండి వస్తే అటుగా 5 జోన్లు, 5 మార్గాలు, 5 పార్కింగు స్థలాలు కేటాయించారు. మూడు జాతీయ రహదారులకు అందుబాటులో సభాస్థలి పార్కింగ్ ఏర్పాట్లు చేసారు.

### మాజీ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ పై రైతులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**హైదరాబాద్ పెన్ పవర్:** కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామానికి చెందిన ఉప్పలపాటి వెంకటకృష్ణారావు, పలువురు రైతులు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ గండి బాబ్జీలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మాజీ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ వల్ల దాదాపు 30 మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని.. నాగేంద్ర అనే బినామీని పెట్టుకొని రైతులు చేపల చెరువు సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని.. అధికారులు వారికి తొత్తులుగా పనిచేస్తూ తమను పట్టించుకోవడంలేదని.. దయ చేసి తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నాటి ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అండతో తీగల చెరువు దొంకను వైసీపీ నాయకుడు నాసిన మల్లికార్జున దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని.. అయినా అధికారులు పట్టించుకోలేదని. ఈ ఆక్రమణపై వెంటనే చర్యలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా విడవలూరుకు చెందిన దాసరి విజయ్ కుమార్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

## నాపై దాడి చేసిన వారిని వదిలేది లేదు.. దాడికి అదే కారణం కావొచ్చు:

# చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్

**హైదరాబాద్ పెన్ పవర్:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ తనపై రెండు నెలల క్రితం జరిగిన దాడి ఘటనపై తీవ్రంగా స్పందించారు. దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దాడి ఘటన వివరాలను రంగరాజన్ వివరిస్తూ, "ఫిబ్రవరి 7వ తేదీన కొందరు వ్యక్తులు మా ఇంటికి వచ్చి తలుపులు తట్టారు. అప్పుడు నేను స్నానం చేయనందున టీషర్టులో ఉన్నాను, ఇప్పుడు ఎవరినీ కలవలేనని చెప్పాను" అని తెలిపారు. వారిలో నల్ల బట్టలు ధరించిన ఒక వ్యక్తి, 'రామరాజ్యం కోసం పనిచేసే వారిని కలవడానికి మీకు సమయం లేదా?' అంటూ 'టేక్ హిమ్ కస్టడీ' అని అన్నట్లు రంగరాజన్ గుర్తుచేసుకున్నారు. ఆ వ్యక్తి మాటలు విని ఎవరో పెద్ద అధికారి అయి ఉంటారని తాను భావించినట్లు చెప్పారు. అనంతరం, సుమారు 20 మంది వ్యక్తులు ఒక్కసారిగా తలుపులు



తోసుకుని ఇంట్లోకి ప్రవేశించారని రంగరాజన్ ఆరోపించారు. "వారు నన్ను కాళ్లు పట్టి లాగి కిందపడేసి దాడి చేశారు. ఈ ఘటనతో నేను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను" అని ఆయన వివరించారు. ఈ దాడిని తేలిగ్గా తీసుకునేది లేదని, దీనిపై కచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిపై సివిల్, క్రిమినల్ పరువు నష్టం దావాలు వేస్తామని తెలిపారు. ఈ దాడి వెనుక ఆలయానికి సంబంధించిన కోర్టు వివాదమే కారణమని రంగరాజన్ అనుమానం వ్యక్తం చేశారు. "ఆలయానికి సంబంధించిన విషయం కోర్టు పరిధిలో ఉంది. ఈ దాడి వెనుక ఎంత పెద్దవారు ఉన్నా సరే, శిఖండిలా తెర వెనుక ఉండి వ్యవహరించవద్దు" అని ఆయన వ్యాఖ్యానించారు. తమపై ఆరోపణలు చేసేవారు కోర్టులో వాదనలు వినిపించి, తాము తప్పు చేయలేదని నిరూపించుకోవాలని రంగరాజన్ సవాలు విసిరారు.

# పెండింగ్ ఉన్న కేసులపై....

## సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ బి. డాక్టర్ అనురాధ

**హైదరాబాద్ పెన్ పవర్:** 2023, 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్ నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపి. సీఐలను, అడిగి తెలుసుకు న్నారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి సిసిటిఎన్ఎస్ వర్షన్ 2 నూతన టెక్నాలజీ గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తప్పకుండా అవగాహన ఉండాలని తెలిపారు.రాబోవు రోజులలో సీసీటీఎన్ఎస్ డాటా ప్రకారమే రాష్ట్రస్థాయిలో, దేశస్థాయిలో బెస్ట్ పోలీస్ స్టేషన్లు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి, సిసిటిఎన్ఎస్ వర్షన్ 2 నూతన టెక్నాలజీ గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తప్పకుండా అవగాహన ఉండాలని తెలిపారు. రాబోవు రోజులలో సీసీటీఎన్ఎస్ డాటా ప్రకారమే రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో బెస్ట్ పోలీస్ స్టేషన్లు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను అన్ని కోణాలల్లో టెక్నాలజీ ఉపయోగించి ఫైనల్ చేయాలని సూచించారు.

టార్గెట్ కు మించి కేసులు పరిశోధనలో ఉండకుండా డిస్పోజల్ చేయాలని సూచించారు, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను అన్ని కోణాలల్లో టెక్నాలజీ ఉపయోగించి ఫైనల్ చేయాలని సూచించారు, ఎస్ఓపి ప్రకారం గంజాయి కేసులు ఇన్వెస్టిగేషన్ చేసి ఫైనల్ చేయాలని సూచించారు, క్రైమ్ అగ్నిస్ట్ ఉమెన్ పోక్సో కేసులలో దరఖాస్తు రాగానే ఎలాంటి జాప్యం లేకుండా విచారణ జరిపి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనాలు కలిగి మరణించిన కేసులలో టెక్నాలజీ మరియు సీసీ కెమెరాల ద్వారా అట్టి వాహనాలను ట్రేస్ అవుట్ చేయాలని సూచించారు. పెట్రోలింగ్ విజిబుల్ పోలీంగ్ గ్రామాలను సందర్శించడం నిరంతరంగా జరగాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సస్పెక్టు కేడీలు బీసీలు పాత నేరస్తులను పోలీస్ స్టేషన్కు పిలిపించి సత్ప్రవర్తన గురించి కౌన్సిలింగ్ నిర్వహించాలని మరియు వారి కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. పెండింగ్ ఉన్న మిస్సింగ్ కేసులలో ట్రేస్ అవుట్ చేయాలని సూచించారు. ప్రజలకు యువకులకు డ్రగ్ గంజాయి సైబర్ నేరాలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి నెల చివరి రోజున సివిల్ రైట్స్ డే రెవిన్యూ అధికారులతో కలసి నిర్వహించాలని సూచించారు

గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామస్తులతో మమేకమై వారి సాధకబాధకాలు విని వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని, మరియు గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. హైదరాబాదులో ఉన్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు, నాన్ బేలబుల్ వారెంట్ ఎన్ బి డబ్ల్యు ఎస్, సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. సీఈఐఆర్, పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో సిద్దిపేట ఏసీపీ మధు, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ఇన్స్పెక్టర్లు విద్యాసాగర్, వాసుదేవరావు, సీఐలు, శ్రీను, శ్రీనివాస్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బిఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ ఫయాజుద్దీన్, కోర్టు మానిటర్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, సిద్దిపేట డివిజన్ ఎస్ఐలు అపూర్వ రెడ్డి, బాలకృష్ణ, అసిఫ్, గంగరాజు, హరీష్, పరుశరామ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.